అతిసర్వత్ర వర్జయేత్

తోళ్లపల్లి
వెంకట లక్ష్మీనారాయణ శర్మ

మురళీమోహన్‌గారు నా స్నేహితుడు.

స్నేహితుల్లో చాలా రకాలుంటారు. 'హల్లో' అనే పలకరింపుతో సరిపెట్టబడే వాళ్ళు కొందరు; రోడ్డుమీద కనిపించినప్పుడలా మాట్లాడి వెళినా వాళ్ళు వెళ్ళిన తర్వాత 'యితగాడి పేరేమిటి చెప్మా' అని యెంత ఆలోచించినా గుర్తుకురాని వాళ్ళు కొందరు; రోడ్డుమీద కనిపించినప్పుడల్లా పిలుంటే అక్కడ మాత్రమే కబుర్లు చెప్పే వాళ్ళు కొందరు; అటూ మాటాడిం తర్వాతో అంతకు ముందో 'రండి యింటికి పోయి కాస్త కాఫీ ధారకం పోసుకుని మాట్లాడుకుందాం' అని యింటిమీదొచ్చి పడేవాళు కొందరు...యిలా యెంతమందో. కానీ మురళీమోహన్‌గారు మాత్రం ఇలాంటి కోవకు చెందని వారు. రోడ్డు కవతలివైపు నుంచి వెడుతున్నా 'ఏవండోయ్!' అని కేక వేసి మధ్యలో వెళ్లే వాహనాల రద్దీ తగ్గే వరకూ అటాయన. యిటు నేను నిలబడి ఆ తర్వాత ఆయనవైపు నేను వెళ్ళడమో నావైపు ఆయన రావటమో జరిగి ఒక అర గంటకు మించకుండా మాట్లాడి వెళ్ళటం జరుగుతుంది. చాలాసార్లు ఆయనే నేను వున్నవైపు రావటం జరుగుతుంది. సామాన్యంగా వారానికి నాలుగైదుసార్లు కలుసుకుంటూ వుంటాం. అయినా యిన్నేళ్ళ నుంచి ఆయన యింటికి నేను వెళ్ళటంగానీ ఆయన నా యింటికి రావటంగానీ జరగలేదు.

ఇదంతా ఒక నెల క్రితం వరకూ జరుగుతూ వచ్చిన విషయం. ఈమధ్య మాత్రం ఆయన కనిపిస్తే నేనే తప్పించుకుంటూ పోతున్నాను; (ఆయనకు నేను కనిపించితే మాత్రం ఆయన వదిలి పెట్టటం లేదనుకోండి) కానీ నేనే—

'ఇంటో కుంపటి అంటించారు ఫలానా వస్తువు తొందరగా యింటికి చేర్చకపోతే కొంప లంటుకుంటయ్యండోయ్' అంటూ కలసిన మరు క్షణంలోనే ఆయన్ని వదిలించుకుంటున్నాను. ఇలా నేను మారిపోవటాని క్కారణం బాబూరావు. బాబూరావు గురించి మీకు కాస్సేపట్లో చెపుతాను. అతన్ని గురించి చెప్పేముందు మురళీమోహన్‌గారి గురించి అంతకంటే ముందు నా గురించి మనవిచేస్తాను.

నేను ఎం. ఏ పేసయి మూడు సంవత్సరాలు నిరుద్యోగి గిరీ వెలగబెట్టి శని వెళ్ళబట్టి కాబోలు పదేళ్ళ క్రితం ఎకౌంటెంట్ జనరల్ వారి కార్యాలయంలో అప్పర్ డివిజినల్ క్లర్కుగా వుద్యోగంవస్తే పంచభక్ష్య పరమాన్నాలు లభించినట్టు భావించి చేరిపోయాను. హైదరాబాదుకు అటా చేరిన రెండునెలలకు కాబోలు మురళీమోహన్‌గారు నాకుబజార్లో కలిశారు. వారితో యెవరిద్వారా పరిచయం అయిందో, ఆ సందర్భం ఏమిటో యిప్పుడు గుర్తుకు రావటంలేదు. కానీ పరస్పర పరిచయాలయిం తర్వాత ఆయన అన్న మాటలు యిప్పటికీ నా చెవుల్లోనే వున్నాయి.

'ఆహా... ఏ. జి ఆఫీసులో వచ్చినాట మాంచి వుద్యోగం. మూడు నాలుగేళ్ళల్లో డెప్యూటీ ఎకౌంటెంటు జనరల్ అయిపోతారు. రెండువేలకి తక్కువ చూడరు మన తెలుగు వాళ్ళనిలా పెద్ద పదవుల్లో చూస్తుంటే చాలా సంతోషం కలుగుతుందండీ... నాలాంటి వాళ్ళకి సహాయం అడిగే అసరా కూడా కనిపిస్తుంది' అన్నారాయన.

నాకు ఆకాశంలోకి యెగిరిపోతున్నట్లనిపించింది. నిజం చెప్పొద్దూ. యు. డి సి పోస్టుకు నేను సెలెక్టయినప్పుడు నేనట్లాగే అనుకున్నాను. చేరింది మాత్రం ఆ ఆశతో కాదనుకోండి. గత్యంతరం లేక చేరాను. అయినా యివన్నీ ఆయనో అనకుండా—

'ఆఁ ...అంతవరకూ వెళ్లాలంటే గాడ్ ఫాదరెవడో వుండాలండీ!' అన్నాను. నిరుద్యోగిగా వున్న రోజుల్లో వుద్యోగం రానప్పుడల్లా నేనుపయోగించిన ఆయుధం యిదే; ఆ ఆయుధాన్ని మళ్ళీ పైకి తీశానప్పుడు.

'ఎందుకు రాదండీ? మీ రృదివింది ఎం. ఏ. ఎకనమిక్సు! ఆ డిగ్రీ అంటే మాట్లా యేమిటి?' అన్నారు.



ఆయన అట్లా అనటంతో నా డిగ్రీపట్ల నాకు గౌరవం పెరిగి, నాకు గర్వం కూడా కలిగింది. (అసలంతకు ముందే ఆ డిగ్రీ నాకు వుద్యోగం ప్రసాదించినరోజే దానిపట్ల నాకు గౌరవభావం కలిగిందనుకోండి) 'ఆ డిగ్రీ అంటే మాట్లాయేవిటి?' అని మురళీమోహన్ గారనటంతో అంతవరకూ ఆదే డిగ్రీతో వుద్యోగంరాక పడ్డ పాట్లు కూడా మర్చిపోయాను. అయినా కొంచెం మొహమాటంపడి—

'ఆఁ. యిదేమంత క్వాలిఫికేషనండీ' అన్నాను.

దాంతో ఆయన దేశంలో పెద్దవాళ్ళుగా వున్న వాళ్ళల్లో సగంమంది కున్నది యీ డిగ్రీనేననీ, ఈ డిగ్రీతో పెదవాళ్ళయిన వాళ్ళ పేర్లు కొన్నిచెప్పారు. ఆ సమయంలో 'ఆ డిగ్రీ లేకపోయినా వాళ్ళు పెద్దవాళ్ళు గాకుండా వుండేవారా' అన్న అనుమానం నాకురాలేదు. నాకు ఆకాశంలో యెగురుతున్నట్లనిపించింది. నిరుద్యోగిగా వున్నప్పుడు నేను పుట్టిన తేదీనాడు యేయే గొప్పవాళ్ళు పుట్టారో చూసుకునేవాణ్ణి ధైర్యం తెచ్చుకునేందుకు. కానీ వాళ్ళ డిగ్రీలేవిటో తెల్సుకోలేదెప్పుడూ. మురళీమోహన్ గారి విషయం చెప్పటంతో నా డిగ్రీమీదా, తద్వారా నామీదా నాకు నమ్మకం పెరిగిపోయింది. ఆ రాత్రి యింటికి వెళ్ళాక నా డిగ్రీ సర్టిఫికెట్టుని యస్సెస్సెల్సీ రిజిస్టర్లోంచి తీసి చాలాసార్లు చూసుకున్నాను. ఆ డిగ్రీకి ఫ్రేము కట్టిద్దామన్న ఆలోచన కూడా వచ్చిందారాత్రి

అతిసర్వత్ర వర్జయేత్

అంతవరకూ యెవరన్నా 'మీరేంజేశారు?' అని అడిగితే 'యు. డి. సి' అని మాత్రం చెప్పేవాణ్ణి. అదీగాక 'మీరేం చదివారు' అనేందుకు 'మీరేంజేశారు?' అని అడగటం నాకు క్రొత్త గూడాను — కానీ ఆరోజు నుంచి 'మీర్చేసే వుద్యోగం ఏవిటు'ని అడిగినా నా డిగ్రీయేవిటో చెప్పిగానీ నా వుద్యోగం సంగతి దగ్గరికి రావటంలేదునేను. ఇదంతా మురళీమోహన్‌గారి మహాత్మ్యమే.

నన్నంత గొప్పవాణ్ణి చేసిన మురళీమోహన్‌గారి కోసం ఆ మర్నాడు పనిపెట్టుకుని బజారుమీద వెదకి ఆయన్ని హోటల్‌కి తీసుకెళ్ళి మరికొంతసేపు మాట్లాడాను. అట్లా అయ్యింది మా యిద్దరికీ స్నేహం. ఆయన అన్నట్లు మూడు నాలుగేళ్ళల్లోగాదు, యిప్పటిక్కూడా నేను డెప్యూటీ ఎకౌంటెంట్ జనరల్‌ని కాలేదు. ఆ పోస్టుకి తీసుకుని వెళ్ళే మెట్లల్లో వకటి మాత్రం తగ్గించొచ్చు—యీ మధ్యనే నేను సెక్షనాఫీసర్నయ్యాను. నాకు ప్రమోషన్ వచ్చిన రోజున ఆ విషయం మురళీమోహన్ గారితో చెబితే ఆయన చేసిన హడావిడి యింతా అంతాకాదు. 'ఇకనేం నువ్వుఆఫీసరువి; యేదోమినిస్ట్రీలో తప్పకుండా సెక్రటరీగా రిటయిరవుతావు' అన్నారు. మళ్ళీ నేను మామూలుగానే గగనవిహారం చేసి మళ్ళీ అంతే మామూలుగా మొహమాటం చూపించాను కూడాను. కానీ యిక్కడ వక్క విషయం మాత్రం మనవి చేసుకోవాలి. నేను డిపార్ట్‌మెంటు పరీక్షలపట్ల శ్రద్ధ వహించి వాటిల్లోనుత్తీర్ణుడవవటం వల్లనే యీ ప్రమోషనొచ్చింది; నేనా శ్రద్ధ వహించటానికి కారణం మురళీమోహన్‌గారే. ఆయనపట్ల కృతజ్ఞతా భావం ఎల్లప్పుడూ వుండాలని నిర్ణయించుకున్నానప్పుడు. ఆ భావమే యిప్పుడు నాలోంచి పోతోంది.

అంతగా నన్ను ఆకాశాని కెక్కించిన మురళీమోహన్‌గారేదో నిరుద్యోగి అని మీరనుకుంటే మీరు పొరపాటు పడ్డారనే చెప్పాలి. లేదా మీరు పొరబడేటట్లు నేను చెప్పయినా వుండాలి. రెండోదే నిజమయితే నన్ను క్షమించండి. మురళీమోహన్‌గార్ని మాత్రం తక్కువగా అంచనా కట్టకండి. అయినా ఆయన గురించి నాకు తెలిసిన విషయాలు చాలా తక్కువ. తన గురించి ఆయన నాతో ఏమీ చెప్పలేదనే చెప్పాలి. నేనా వివరాలు అడిగినా ఆయన ఒక్క రెండు ముక్కల్లో చెప్పేసి నా ఆఫీసు విషయాల వైపు సంభాషణ మళ్ళించేవారు. ఆ రెండు ముక్కల్లో నాకు తెల్సిందేవిటంటే— ఆయన ఒక నేషనల్ లేబొరేటరీలో సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారని. ఆయన గురించి మరి కొంత తెల్సుకునేందుకు ప్రయత్నించినా ఆయన నాకా అవకాశం యివ్వలేదు. దాంతో ఆయన తనని గురించి నాకు చెప్పింది నిజమేనా అన్న అనుమాన మొచ్చింది. అందుకే ఆ పరిశోధనా సంస్థలో పని చేస్తున్న వాళ్ళని నలుగుర్ని కలిసి ఆయన భోగట్టా సేకరించాను. వాళ్ళు చెప్పింది విని ఆశ్చర్యపోయాను. ఆయన ఆ సంస్థలోని పరిశోధనా విభాగంలో బాగా పేరున్న శాస్త్రజ్ఞుడు. విదేశాలుతరచువెళ్ళి వస్తూంటాడు. ఇదంతా తెల్సుకుని నేను అవాక్కయినాను. వెంటనే యింటికి తిరిగి వస్తూ బజారుమీద మురళీమోహన్‌గారికోసం వెదికాను. ఆ సమయంలో ఆయన పబ్లిక్ గార్డెన్స్ వైపు వెడుతూ వుంటారు... ఆయన కనిపించారు మామూలుగానే రోడ్డుకు అవతలి వైపు. ఆయనే రోడ్డుదాటి యిటువైపుకు వస్తారని నేనే తొందరగా— కార్లవాళ్ళ విసుగు తెలియచేసే దృక్కుల్ని నిర్లక్ష్యంచేసి— రోడ్డుదాటి ఆయనను చేరుకున్నాను. కాఫీ హోటల్లో చాలాసేపు మాట్లాడాం. ఆరోజు ఆయన్ని బిల్లు చెల్లించనివ్వకుండా నేనే చెల్లించాను.



అంతకు పూర్వం నేను బిల్లు చెల్లించి వచ్చేడు వుండే వుద్వేశ్యానికి యిప్పుడు బిల్లు చెల్లించటంలోగల వుద్వేశ్యానికీ చాలా తేడా వుంది. కాఫీ త్రాగేటప్పుడు కూడా కుర్చీలో వెనక్కివాలి కూర్చోలేదు నేను. తర్వాత యింట్లోకి అడుగు పెడుతూనే—

'మురళీమోహన్‌గారంటే యేమిటను కున్నావేమిటీ' అని నా భార్య నుద్దేశించి ప్రశ్నించాను.

అప్పట్నుంచీ ఆయనపట్ల నాకున్న గౌరవభావం అట్లా అట్లా పెరుగుతూ నాలో వ్రేళ్ళు పాతుకుపోయింది. సరిగ్గా అప్పుడే— అంటే యిప్పటికి ఆర్నెల్ల క్రితం నాకు బాబూరావుతో పరిచయం అయ్యింది. నా భార్య పుట్టింటికి వెళ్ళినప్పుడు నేను హోటల్ భోజనం చేసే రోజుల్లో బాబూరావు నాకు హోటల్లో కలిశాడు. ఒక నాల్రోజులు చిరునవ్వుతో పలకరించుకోవడం అయింతర్వాత మాటల్తో పలకరింపులూ, ఆ తర్వాత హోటల్ ముందున్న కిళ్ళీ షాపులో యిద్దరం తీసుకున్న కిళ్ళీలకు ఒకళ్ళమే డబ్బులివ్వడందాకా పెరిగి, నేను అతగాడి గదికి వెళ్ళటం అతను నాయింటికి రావటంవరకూ వచ్చింది.

బాబూరావేదో బ్యాంకులో గుమాస్తాగా వుంటున్నాడు. పట్టభద్రుడు. బి. కాం. చదివాడు. అవివాహితుడు. అతగాడికి వివాహం కాలేదని తెల్సుకున్న నా భార్య అప్పుడే మొదలెట్టింది.

'కుర్రాడు శుభ్రంగా బ్యాంకు ఉద్యోగం చేస్తున్నాడు. పోనీకండి (అంటే యేమిటో ఆవిడకే తెలియాలి) మనవాళ్ళల్లో పెళ్ళికాని ఆడపిల్లలు చాలామంది వున్నారు. వివరికైనా చెప్పొచ్చి సంబంధం' అంటూ. నా మిత్రుల్లో పెళ్ళికాని వాడంటూ యెవరైనా వస్తే వాడికి మర్యాదలు నేం చెప్పకుండానే చేస్తుంది నా భార్య. ఆ వచ్చినవాడికి పెళ్ళయిందో వాడి ఖర్మ అంతే... నేనడిగి చెప్పించేదాకా వాడికి కాఫీ కూడా దక్కదు. కానీ స్నేహితుల్లో సంబంధాలు వెదకటం నాకిష్టం వుండదు. నా మిత్రుల్లో యెవరైనా నా తరపువాళ్ళని చేసుకుంటా నంటే వద్దని చెప్పనుగానీ నావల్ల మాత్రం ముందుకు రావద్దని ఖచ్చితంగా చెపుతాను. స్నేహానికి వివాహ సంబంధాలకి ముడిపెట్ట కూడదని నా సిద్ధాంతం. అలా జరిగితే అ

మిత్రమా!

— పాలడుగు వెంకటేశ్వరరావు

మిత్రమా!
ఏమిటలాగ వున్నావు ?
ఏందుకలాగ అయిపోతున్నావు ?
ఆయువు పట్లను గట్టిగా పట్టుకుని
ఊపిరాడకుండా ఉక్కిరి బిక్కిరి చేసి
పరాల్ని తోడేసి జీవాన్ని పీల్చేసి
నిన్ను- చొక్కాపట్టుకుని నిలబెట్టి- నువ్వు
నిలువునా నీరుగారిపోయేలాగ చేస్తుంది -
దిగులు !
అందువలన- 'నిన్న'ని గురించి మరిచి పో
ఇపుడు
రేపటి గురించి ఆలోచించి కృంగి కృశించకు
నీది- నీ సొంతమయినది - నేడే
కనుక ఆనందాన్ని కొనుక్కొని ఈ రోజుని
ఖర్చు చెయ్యి
నిన్ను బలిగొనటాన్కి దొంగల్లాగ పొంచివున్న
దిగులూ గుబులూ పటాపంచలై పారిపోతాయి
నీ సంతోషమే నీ బలంగా
నువ్వు నువ్వుగా కొన్నాళ్ళు నిలబడగలవు.

అతిసర్వత్ర వర్జయేత్

రెంటిలో రెండోదిమాత్రం మిగిలి మొదటిది కరువైపోతుందని నా అనుభవంద్వారా నాకు తెల్సిన విషయం. ఈ నా గుణం నాభార్యకు నచ్చని విషయం. పైగా బొత్తిగా నచ్చని విషయం, తను అలాగే అంటుంది. 'నచ్చని విషయం' అని మాత్రమే చెబితే నాలో తనకి నచ్చే విషయాలు కొన్ని వున్నయ్యని అవతలి వాళు భ్రమ పడతారని ఆవిడ భయం. ఆ భ్రమ అవతలి వాళ్ళ కెన్నడూ కలగనివ్వదు.

ఇంతకూ చెప్పొచ్చిందేమిటంటే ఆవిడ తన వాళ్ళ సంబంధం యేదో బాబూరావుకు నిశ్చయం చెయ్యాలని దృఢంగా నిశ్చయించు కుంది గావల్ను; దాంతో బాబురావుకు మా యింట్లో పెళ్ళికొడుకు మర్యాదలు జరిగినయ్. నాతో చాలాసార్లు అంది కూడాను. 'అతన్నొకసారి కదలెయ్యండి' అంటూ.

దాంతో నాకు చిర్రెత్తుకొచ్చి 'ఏం ? మీవాళ్ళు మీ అక్కచెల్లెళ్ళకు పెళ్ళిళ్ళు చేసేందు కంత కష్టపడ్డారా యేం ? విప్పుడూ యే ఆడపిల్ల చెర వదలిద్దామా అన్నట్టు కూర్చుంటావ్' అనేవాణ్ణి.

'అయ్యో రాత ! మావాళు అంత కష్టపడి వెదికితే మాకీ సంబంధా లెందు కొస్తయ్ ? మా పని హాయిగానే వుండేది' అనేది.

అదిగో సరిగ్గా అందుకే నేను పెళ్ళిళ్ళు కుదిర్చే వ్యవహారాల వైపుకు పోను. నా భార్య అన్న పై మాటలు ప్రతి స్త్రీ అనుకుంటుందని నాకు తెల్సు. నా భార్య మాత్రం తనొక్కర్తే అలా అనుకోవాల్సి వస్తోందనుకుని తన మీద తనే బోల్డు జాలి చూపించేసుకుంటుంది. అంతేకాదు— ప్రతి మగవాడు కూడా అట్లాగే అనుకుంటాడని కూడా నాకు తెల్సు. కాకపోతే ఆడవాళ్ళలా తరచు పైకి చెప్పడు; అంతే తేడా. అందు చేత స్నేహితులకి పెళ్ళి సంబంధాలు చూడ కూడదన్నది నా నిర్ణయం.

ఇలా బాబూరావు మా యింటికి వస్తూ వుండే రోజుల్లో వకతడవ అతన్ని మురళీ మోహన్‌గారికి పరిచయం చేశాను. ఆయన బ్యాంకులో వుండే డబ్బునీ, ఆ వుద్యోగస్తుల కిచ్చే జీతాల్నీ, అందులో పైకి వచ్చిన వాళ్ళనీ, అందులో పైకెంతవరకూ వెళ్ళవచ్చో చెప్పి— "ఆకాశమే మీ పరిమితి" అన్నారు. ఆరోజన మమ్మల్ని త్వరగానే విడిచి యింటికి వెళ్ళారు. ఆయన వెళ్ళం గానే బాబూరావన్నాడు !

'మా బ్యాంకులో వుద్యోగం తెచ్చుకోవ టానికియిరవైవేలు నేనేజింగు డైరెక రుకు ఇవ్వాలండి ... యిస్తారు ... కానీ నేను మాత్రం వోపెన్ కాంపిటీషన్లో నెగ్గి వచ్చాను' అని.

బాబూరావు చురుకైన వాడేనని నాకంతకు పూర్వమే తెల్సు. పైకి రాగల్గిన వ్యక్తేనని నా నమ్మకం. ఆ తర్వాత బాబూరావు తరచు మురళీమోహన్‌గారిని కల్సుకుంటూ వుండేవాడు. ఆసంగతి అతని ద్వారానో, మురళీమోహన్‌గారి ద్వారానో నాకు తెలుస్తూనే వుండేది.

బాబూరావుని మురళీమోహన్ గారికి పరిచయం చేసిన రెండు నెలల తర్వాత నసు కుంటాసు బాబూరావు నాకొక రోజున హోటల్లో కలిశాడు. నా భార్య వాళ్ళ బాబాయి కూతురు పెళ్ళికి వెళ్ళింది. అందువల్ల నా భోజనం హోటల్లోనే.

(36వ పేజీ చూడండి)

WHEN NATURE FAILS

New మరింతవిత్తు,పొడుగు కాగలరు
H Super 2నుండి 8అం. వరకు పూర్తి
eight (For Super Heightness)
మీరూపొడుగు పెంగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popular people. 1 Phail (20 T A B S.) Rs. 7.50 advance By M.O. 3 Phails(60 Tabs) Rs. 15/- money order by advance

M/S. VICTORIA COMMERCIAL COY.
Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)
Correspond in English (AMW/12/78)

REGD.

వాడండి ముఖ్యంగా అలసటైన.
శ్రమముగాకాక పోయిన, బాధతో కూడిన.
లేక ఆగిపోయినబహిష్టుకు

SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

Mfrs. SEENU & Co . MADRAS-21

SILVER PRINCE
STAINLESS

మరొక
అడుగు
ముందుకు వేసింది

సిల్వర్
ప్రిన్స్

కొత్త, సాటిలేని అంతర్జాతీయ నిర్మాణ
తీరులవలనే మరి ఇది శ్రేష్ఠమైన
బ్లేడ్‌గా రూపొందడానికి కారణం.
ఎక్కువలో ఎక్కువసార్లు మృదువుగా,
నున్నగా గెడ్డం గీసుకునేందుకు.
ప్రతిసారీ విజయాన్ని సాధించేందుకు.

SILVER
PRINCE
STAINLESS
STAINLESS BLADES

సిల్వర్
ప్రిన్స్

కొత్త సాంకేతిక నైపుణ్యం—మేలైన నాణ్యత.

అతిసర్వత్ర వర్జయేత్

(18వ పేజీ తరువాయి)

'రండి గురూగారూ!' అన్నాడు నన్ను చూసి బాబూరావు.

గతుక్కుమన్నాను. బాబూరావు ఎన్నడూ అట్లా పిలవలేదు. 'సూర్యం గారూ!' అంటూ మర్యాదగా కుర్చీలోంచి లేచి పిలిచేవాడు. నేను వయస్సులో అతని కంటే పెద్దవాణ్ని (పైగా ఎమ్మే ఎకనమిక్సు డిగ్రీ వున్నవాణ్ని... మురళీమోహన్ గారన్నట్లు ఆ డిగ్రీ అంటే మాటలా?!) అందువల్ల అంతవరకూ బాబూరావు లేచి నన్ను పిలవటం సామాన్యంగానే భావించుతు వచ్చాన్నేను. ఆవేళ బాబూరావు తీరు నాకొంచెం కోపం తెప్పించింది. కోపాన్ని పైకి కనబడనివ్వకుండా నవ్వుతూనే వెళ్ళి అతని ప్రక్కనకూర్చున్నాను. భోజనం చేస్తూ మాట్లాడుకుంటూ వుండగా వున్నట్లుండి అతనన్నాడు :

'గురూగారూ! మీరు ఆ ఏ. జి. ఆఫీసొదిలి యేదన్నా బ్యాంకులో చేరండి; యూజీగా ఆఫీసరవ్వొచ్చు. మా ఏజెంటున్నాడు పట్టి బడుద్దాయి; వాడికేం రాదు. అయినా ఏజెంటు. అంచేత... మీరు అనవసరంగా ఆ ఏ. జీ. ఆఫీసులో కొట్టుకోకుండా యేదన్నా బ్యాంకులో ప్రయత్నించండి; యిప్పుడు మాబ్యాంకులోఖాళీలేంలేవు. వచ్చినప్పుడు నేనూ ప్రయత్నిస్తాను' అన్నాడు.

నేను నిశ్చేష్టుణ్నయ్యాను. బాబూరావెందుకిలా మాట్లాడుతున్నట్లు? నా కర్థం కాలేదు. నా వుద్యోగంలోని బాధల గురించి నే నెప్పుడూ చెప్పుకోలేదు. చెప్పుకోవాల్సిన అవసరం రాలేదు. ఒకవేళ వచ్చినా బాబూరావుతో చెప్పాల్సిన అవసరం అస్సలాదు. మరెందు కితనిట్లా వాగుతున్నట్లు?!... ఒకవేళ నా భార్యగానీ నేను లేని సమయంలో యితని విషాహ ప్రసక్తేమన్నా తెచ్చిందా?.. అదే జరిగి వుండాలి. మనిషి చులకనై పోటానికి అది చాలు. అంచేతే మధ్యవర్తుండాలీ వ్యవహారాల్లో. ఆ జ్ఞానం ఆమెకి లేక ఆ ప్రసక్తి తెచ్చిందా? ఏమో. ఆ విషయం ఆమె పూర్తి నుంచి వచ్చాక్గానీ తెలీదు. కాని ఆమె అలాంటి మనిషి కాదు తన యిష్టాని కనుగుణంగా నేను ఆలోచించేలా చేసేందుకు. ఘర్షణ పడే మాట

విజయే గానీ నేను సుముఖుణ్ణి గాను అని తెల్సినప్పుడు ఆ విషయంలో ముందుకు పోదు... మరి బాబూరావెందుకిలా వాగుతున్నట్లు ?!

హోటల్లోంచి బయటకొచ్చి కిళ్ళీ కొంటూ అడిగాను 'ఈ మధ్య మురళీ మోహన్‌గార్ని కల్సుకుంటున్నావా?' అని. ప్రతిరోజూ కల్సుకుంటున్నానన్నాడు. నాకను మానం కల్గింది. అయినా యెటూ తేల్చుకో లేక యింటిదారి పట్టాను.

తర్వాత కొన్నాళ్ళకు బాబూరావు మా యింటి కొచ్చాడు. ఆవేళాదివారం. నేనేదో ఆఫీసు ఫైలు చూసుకుంటున్నాను. బాబురావు కుర్చీలో కూర్చుంటూ —

'గురూగారూ! (యీ మధ్య వీడికేదో తెగులు పుట్టింది; యెప్పుడూ నన్నిట్లానే పిలుస్తున్నాడు.) ఫైళ్ళు యింటికూడా తేవాల్సిందే ?!! మా బ్యాంకుల్లో అట్లా గాదు; అయిదు తర్వాత అరసెకను కూడా ఆఫీసులో వుండం. ఏఁవిటో మీ వుద్యోగం పాపం !' అంటూ సానుభూతి చూపించాడు. నాకు వళ్ళు మండిపోతోంది. పైగా నా భార్య మొదలెట్టింది.—

'మీకేఁవండి ? మీది బంగారం లాంటి వుద్యోగం' అంటూ. బయట పడటం లేదు గానీ బాబూరావుకు తన అన్న కూతుర్నో, అక్క కూతుర్నో యిప్పించాలన్న ఆశ ఆవిడలో చావ లేదు. వాడు తనని అక్కగారూ అని పిలిచినప్పుడు తన అక్క కూతురికి ముడి పెట్టేద్దామని నిర్ణయిస్తుంది. వాడు నన్ను 'అన్నయ్యగారూ' అని పిల్చినరోజున వాడికి తన అన్నకూతుర్ని ముడి పెట్టాలని చూస్తుంది. ఈ మధ్య వాళ్ళ అక్కయ్య కూతురికే యీ బాబూరావుగాణ్ణి కట్టి పెట్టాలన్నాస్తోంది. ఎందుచేతనంటే వాడు ఆమెని అక్కయ్యగారూ అంటూ నన్ను 'అన్నయ్యగారూ' అంటం మానేసి 'గురూ గారూ!' అంటున్నాడు. పైగా యీ ఆడ వాళ్ళంతా యింతే కాబోలు...తమ భర్తల వుద్యోగాల్తప్ప మిగతావాళ్ళ వుద్యోగాలన్నీ బంగారంగానూ, రవ్వల నెక్లెసుగానూ కనిపిస్తాయేలా వుంది.

'అందుకేనండి అక్కయ్యగారూ! గురువు గార్ని నాలాగా బ్యాంకుద్యోగం వెతుక్కో మంటున్నాను' అన్నాడు.

నాకు కంపరమెత్తిపోయి 'బాబూరావ్! నువ్వు బ్యాంకు పరీక్షలకు కట్టావ్ కదూ ? జాగ్రత్తగా చదువు కాలం వృధాచెయ్యకు' అన్నాను. (చెప్పొద్దూ 'నువ్విట్లా యింటికి రాకు. వచ్చినా యీ వాగుడు వాగొద్దు'అని నా వుద్దేశ్యం.)

'ఆఁ మేం పరీక్షలు పేసవ్వక్కరే దండి. మా బడుద్దాయి వున్నాడు చూశారూ ... అదే మా ఏజెంటు... వాడికేం క్వాలిఫి కేషన్సున్నయ్యని యేజెంటయ్యాడు' అని మళ్ళీ తనే అందుకున్నాడు.

"అసలు మా బ్యాంకులో వాళ్ళు మురళీ మోహన్‌గార్లాంటి వాళ్ళయితే నాకుయేడాది క్రితఁవే ఆఫీసరు పోస్టొచ్చేది. (అతగాడు బ్యాంకులో చేరి రెండేళ్ళయిందేమో)!' అన్నాడు.

ఆంధ్ర పత్రికలో

ప్రతి రోజూ

* మన సినిమాలు
* బైస్కోపు
* మా ఊరి సమస్య
* దిన ఫలం

చదవండి!

...అదిసంగతి! నా అనుమానం నిజ మయ్యింది. దీనికంతకూ కారణం మురళీ మోహన్ గారన్నమాట! ఆయన తన సహజ ధోరణిలో బాబూరావుని ఆందలం యెక్కిం చేస్తున్నారు; యీ కుర్రసన్యాసి దానితో విర్రవీగిపోతున్నాడు. పొగడ్తగానీ విమర్శగానీ అవతలి వాడిలో కార్యదీక్ష కలిగించేదిలా వుండాలి గాని, వాడిని కర్తవ్య విముఖుడి గానో లేదా వాడిని వక్ర మార్గంలోకి త్రిప్పేదిగానో వుండ కూడదు; అలాంట ప్పుడే అది ఆరోగ్యకరమైన దనిపించు కుంటుంది...కాస్సేపు అవీ యివీ మాట్లాడి బాబూరావు వెళ్ళిపోయాడు.

తర్వాత వారం రోజుల కనుకుంటాను యూనివర్సిటీలో నాతోబాటు చదివిన నా మిత్రుడు రంగారావు శలవలకు అమెరికా నుంచి మనదేశం వచ్చి నన్ను కల్సుకునేం దుకు హైదరాబాదొచ్చాడు. మేమిద్దరం బజార్లో వెడుతూండగా బాబూరావుకల్సాడు. పరిచయాలయ్యాక బాబూ రావన్నాడు.

'నేనూ బహుశః వచ్చేయేడు అమెరికా వెళ్తానేమో నండి! మొన్న మా డైరెక్టర్లలో ఒకడు యింగ్లండు వెళ్ళాడు. వాళ్ళు వెళ్తే బ్యాంకేం బాగుపడుతుందండి. బ్యాంకు బాగుపడాలంటే నాలాంటి వాళ్ళని పంపాలి' అని.

'గుడ్‌మ్యాన్' అన్నాడు రంగారావు. 'మీరెప్పుడయినా న్యూయార్కు లోని నా యింటికి రావచ్చును,' అన్నాడు మళ్ళీ.

బాబూరావుని రంగారావుకు పరిచయం చేసినందుకు నాకు సిగ్గువేసింది. అనకూడదు గానీ అతనెక్కడ ? రంగారావెక్కడ ? రంగారావు అమెరికాలోని యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా వుంటున్నాడు. ఒక వేళ బాబురావు బ్యాంకుద్వారా అమెరికా వెళ్ళటం జరిగినా (అది జరగని విషయమేనని నా కనిపించిందప్పుడు) రంగారావు అమెరికా వెళ్ళటానికీ, బాబూరావు వెళ్ళటానికీ తేడా లేదూ ? తేడా వుండకపోవచ్చు కూడాను. కానీ ఆ క్షణంలో నాకు నక్కకూ నాగలోకా నికీ వున్నంత తేడా వుందను కోవాలని పించింది. ఎలాగయితేనేం బాబూరావుని వదల్చుకుని మేం ముందుకు సాగాము.

తర్వాత ఒక నెల రోజులకు బాబూరావుని బ్యాంకులోంచి తీసివేసినట్లు తెల్సింది. నేను చాలా బాధపడ్డాను. నా భార్య మాత్రం 'యింకా నయం. మావాళ్ళ నేపేదన్నా సంబంధం నిశ్చయం చేశాంకాం' అంది... నాకు తలనొప్పి మొదలయ్యింది. రోడ్డు మీదకు నడిచాను.

రోడ్డుకుఅవతలివైపున మురళీమోహన్ గారు కనిపించారు. కానీ చూడనట్లు నటించి నడుస్తున్నాను, 'సూర్యం' అంటూ పిలిచారాయన. నిలబడి పోయాను. కారెక్కి రావటం లేదు. కానీ నేను అక్కడే నిలబడి పోయాను. ఆయనే యిటువైపు వస్తు న్నారు. నాకు బాధగా వుంది- వారినే నా దగ్గరకు నడిపిస్తున్నందుకో, బాబూరావు పతనానికి ఆయనే బాధ్యుడనో... ఎందుకో తెలియదు... నేనలా చూస్తూనే నిలబడ్డాను. 'అతి సర్వత్ర వర్జయేత్' అన్నది ఆయనకే ఎందుకు అన్వయించాలి. బాబూరావుకు మాత్రం ఎందుకు అన్వయించ కూడదు ?! నాకుమాత్రం ఎందుకు అన్వయించకూడదు? ముందుకు రెండడుగులు వేశాను. అప్పటికే మురళీమోహన్‌గారు యీవైపుకొచ్చేశారు.. అదే ఆయన గొప్పతనం.